క్లుప్తంగా

మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

నకిరేకల్ : పట్టణంలోని జెడ్పీ బాలికల హైస్కూల్‌లో గత సవంత్సరం 5 నుంచి పదో తరగతిలో టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు నకిరేకల్ కెనరా బ్యాంక్ బ్రాంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం మెరిట్ స్కాలర్ షిప్‌లు అందజేశారు. 5వ తరగతి నుంచి 7 వతరగతి వరకు ప్రతి టాపర్‌కు రూ.3 వేలు, 8 నుంచి పదో వరకు ప్రతి టాపర్ విద్యార్థికి రూ.5 వేలు చొప్పున స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ వేణుగోపల్‌రావు, పాఠశాల హెచ్‌ఎం అరుణరాణి పాల్గొన్నారు.

కొర్లపహాడ్ వాసికి డాక్టరేట్


గణేశ్

కేతేపల్లి: మండంలోని కొర్లపహాడ్ గ్రామానికి చెందిన వంటిపాకం దేవదానం-శారమ్మ చిన్న కుమారుడు వంటిపాక గణేశ్ డాక్టరేట్ పట్టా పొందాడు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ బోడ హద్యా పర్యవేక్షణలో 'ఆధునిక టెక్నాలజీ కలిగిన ఇంజన్లలో బయో ఫ్యూయల్స్' అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి సమర్పించినందుకు గణేశ్‌కు డాక్టరేట్ దక్కింది. గణేశ్ చేసిన నాలుగు పరిశోధన పత్రాలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి.

ప్రోత్సాహకం అందజేత


ప్రోత్సాహకం అందుకున్న విద్యార్థులతో కళాశాల అధ్యాపకులు

నల్లగొండ: నల్లగొండలోని కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో శుక్రవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాకేండ్‌కుమార్ జెండా ఎగురవేశారు. అనంతరం ఇంటర్మీడియట్ సెకండియర్ ఫలితాల్లో ప్రతిభ చూపిన నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.25 వేల ప్రోత్సాహకం అందజేశారు. కార్యక్రమంలో డీఐఈవో దస్రూనాయక్, కాశి రాములు, ఉపేందర్, చిత్రం యాదగిరి మల్లెపాక వెంకన్న, జిల్లా నరసింహ, వెంకటేశ్వరరావు, శ్యామ్, యాదయ్య, సాజిద్ ,మురళి దశరథ, చెన్నయ్య, కళావతి, కరుణాదేవి, శ్వేత, కౌకబ్ జబీన్, నఫీసా సల్మా ఫయాజ్, ఖాదర్ పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా శుక్రవారం విద్యార్థులకు పలువురు దాతలు నగదు ప్రోత్సహకాలను అందజేశారు. నేరడ జెడ్పీహెచ్ఎస్‌లో ఈ ఏడాది ఎస్సెస్సీ టాపర్ కర్నాటి శృతికి విద్యాశాఖ తరఫున పది వేల రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి అందజేయగా, ఆ పాఠశాల పూర్వ గణిత ఉపాధ్యాయుడు దాసరి శ్రీరాములు రెండు వేల రూపాయల నగదు అందజేశారు. ఎలికట్టెలో ఎస్సెస్సీ టాపర్ పి.సాయిరిత్విక్‌కు ఆ పాఠశాల రిటైర్డ్ హెచ్‌ఎం ఎస్.నర్సింహ ఐదు వేల రూపాయలు, సాగర్ల నర్సింహ మూడు వేల రూపాయలు అందజేశారు. చిన్నకాపర్తి జెడ్పీహెచ్ఎస్ ఎస్సెస్సీ టాపర్ పాకాల మణితేజ, మామిడి అక్షిత, మేడి బిందులకు తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ బందెల అంజయ్య పది వేల రూపాయల నగదు ప్రోత్సాహకం, వంగాల అంజిరెడ్డి ఆరు వేల రూపాయలు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఈఓ పానుగోతు సైదానాయక్, ప్రధానోపాధ్యాయులు గీతా, మాధవి, రాంభూల్, జానకి, బండ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

మోదీ ఫ్లెక్సీకి పాలాభిషేకం

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని దేవరకొండ రోడ్డులో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించేందుకు నిధులు మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ఫ్లెక్సీలకు శుక్రవారం బీజేపీ నాయకులు పాలాభిషేకం చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు గడ్డం మహేష్, పోతెపాక సాంబయ్య, పోతెపాక లింగస్వామి, పకీరు మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

నకిరేకల్ : విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ పాటుపడేలా చేయడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని హైదరాబాద్ యాక్సెంచర్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ నీరజ్ తివారి అన్నారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం ఓలీవ్ ఫౌండేషన్ సహకారంతో, ఇంటిగ్రేటెడ్ రూరల్ సొసైటీ ఆధ్వర్యంలో నకిరేకల్ మండలం కడపర్తి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో శుక్రవారం ఆయన విద్యార్థులతో కలిసి మొక్కలు నాటాటి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు వాడపల్లి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఓలివ్ ఫౌండేషన్ ట్రస్ట్ సీఈఓ సూర్య ప్రకాష్‌రావు, హెచ్‌ఎం ఎం.ఉషారాణి, ఐఆర్‌డీఎస్ సంస్థ కార్యదర్శి రామ్మూర్తి, సీఈఓ అఖిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

23వసారి రక్తదానం

నకిరేకల్ : పట్టణానికి చెందిన యువకుడు రచయిత గడగోజు రవీంద్రచారి రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. తలసేమియా బాధితుల కోసం శుక్రవారం నకిరేకల్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో గడగోజు రవీంద్రచారి 23వసారి రక్తదానం చేశాడు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

భారత దేశ స్వాతంత్ర్య వేడుకలను నల్లగొండ పట్టణంతోపాటు నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో జాతీయ జెండాలు ఎగురవేశారు. విద్యా సంస్థలు, ప్రైవేట్ కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకలను జరుపుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్


ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న మంత్రి కోమటిరెడ్డి


మునుగోడు : జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి


నకిరేకల్ : జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం


నల్లగొండలోని సాక్షి యూనిట్ కార్యాలయంలో..


జిల్లా పరిషత్‌లో జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్, జెడ్పీ సీఈఓ


నల్లగొండ టౌన్ : వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం


నల్లగొండ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో..


జెండా ఎగురవేస్తున్న ఎస్పీ




తిప్పర్తి : తహసీల్దార్ కార్యాలయంలో..


కనగల్ : తహసీల్దార్ కార్యాలయంలో..


కట్టంగూర్ : తహసీల్దార్ కార్యాలయం వద్ద..


నకిరేకల్ : రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో..


ఎంజీయూలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్


నల్లగొండ పట్టణంలోని జిల్లా గ్రంథాలయంలో వేడుకల్లో పాల్గొన్న గ్రంథాలయ చైర్మన్


నల్లగొండ పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో వేడుకల్లో పాల్గొన్న పెన్షనర్లు


జిల్లా కోర్టులో జాతీయ జెండాకు వందనం చేస్తున్న జిల్లా జడ్జి నాగరాజు


నల్లగొండ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో..


గట్టుప్పల్ : ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో..


నల్లగొండ పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో..


నార్కట్‌పల్లి : తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో..


టీఎన్‌జీవో భవన్‌లో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు మురళి


కేతేపల్లి : తుంగతుర్తితో..


చిట్యాల పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండా ఎగురవేస్తున్న సీఐ కె.నాగరాజు


నల్లగొండ : స్త్రీలు, పిల్లల గ్రంథాలయం ఆవరణలో..


చండూరు : జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ


మర్రిగూడ : జెండాకు వందనం చేస్తున్న ఎంపీడీఓ




కేతేపల్లి: జెండాకు వందనం చేస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసరావు


మునుగోడు పీఏసీఎస్ కార్యాలయం వద్ద ..


శాలిగౌరారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ..

జాతీయ జెండాతో చిన్నారి

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

మునుగోడు: నిరుపేద కుటుంబాలకు చెందిన పలువురు విద్యార్థులకు శుక్రవారం మునుగోడు లయన్స్ క్లబ్ సభ్యులు సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు నారబోయిన రవిముదిరాజ్ మాట్లాడుతూ తండ్రులను కోల్పోయి దూర ప్రాంతాలకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సైకిళ్లు అందజేశామన్నారు.

మద్యం మత్తులో యువకుల వీరంగం

తిప్పర్తి : మద్యం మత్తులో ఇద్దరు యువకులు హైవేపై విరంగం సృష్టించడంతో వారిపై కేసు నమోదు చేశారు. తిప్పర్తి ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. సైదబాయిగూడెంకు చెందిన యువకులు మహేష్,రాకేష్ గురువారం మద్యం సేవించి మత్తులో హైవేపై వాహనాలను ఆటంకం కలిగించారు. అదేవిధంగా తమ ఇంటిపై దాడి చేసినట్లు ఓ వ్యక్తి ఫిర్యాదు మేరకు ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

యూనిఫాం పంపిణీ

నల్లగొండ: నల్లగొండలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్ హమాలీలకు ఖాకీ యూనిఫాం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జె.వెంకట్‌రెడ్డి, ఏల్ల రవీందర్‌రెడ్డి, సుంకిరెడ్డి సైదిరెడ్డి పాల్గొన్నారు.

సీఎం, మంత్రి, ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం

మునుగోడు: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలకవర్గ సభ్యుల పదవీ కాలం ప్రభుత్వం మరో ఆరు నెలలపాటు పొడిగించింది. దీంతో శుక్రవారం మునుగోడులో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి తోపాటు డైరెక్టర్లు శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తోపాటు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు మేకల మల్లయ్య, జిట్టగోని యాదయ్య, భిక్షం, మార్త మోహన్‌రెడ్డి, వెంకన్న, దుబ్బ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్లు అందజేత

కట్టంగూర్ : కెన్సియం సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ హైదరాబాదు సహకారంతో ఆ సంస్థ మేనేజర్ చిలుముల రామకృష్ణ మండలంలోని చెర్వుఅన్నారం ఉన్నత పాఠశాలకు 5, పాథమిక పాఠశాలకు 2 చొప్పున మొత్తం 7 కంప్యూటర్లను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కర్మాగారాల శాఖలో ఎగరని జాతీయ జెండా

నల్లగొండ: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కర్మాగారాల శాఖలో జాతీయ జెండా ఎగురవేయలేదు. ఆగస్టు 15 సందర్భంగా శుక్రవారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థల్లో జాతీయ జెండా ఎగురవేయాలి. కానీ నల్లగొండలోని ప్రభుత్వ కర్మాగారల శాఖ అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోలేదు.

విగ్రహాల ప్రతిష్ఠాపన

మునుగోడు: ఊకొండి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఇంద్రపాల ముత్యాలమ్మ, పోతరాజు ఆలయాల్లో శుక్రవారం దేవతల విగ్రహాలను ప్రతిష్ఠించారు ఈ వేడుకల్లో మాజీ ఎంపీపీలు పోలగోని సత్యం గౌడ్, మేడి నాగలక్ష్మియాదయ్య, మాజీ ఎంపీటీసీ పోలగోని విజయలక్ష్మిసైదులుగౌడ్, విగ్రహ దాత పలకూరి నర్సింహ గౌడ్, నిమ్మల జగాశ్, శంకర్, వెంకటేషం పాల్గొన్నారు.

శ్రీకృష్ణాష్టమి వేడుకలు

చిట్యాల: వెలిమినేడు శ్రీ విజయవాణి విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను విద్యార్థులు నిర్వహించుకున్నారు. పలువురు విద్యార్థులు శ్రీకృష్ణుడి, గోపికల వేషధారణలో అలరించారు. అనంతరం ఉట్లు కొట్టారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వలిగొండ శంకర్, కరస్పాండెంట్ అర్రూరి రాజు, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

నల్లగొండను ఉత్తమ పట్టణంగా తీర్చిదిద్దుతా

- మంత్రి కోమటిరెడ్డి


ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ: నల్లగొండను ఉత్తమ పట్టణంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండలోని సెయింట్ అల్ఫోన్సస్ పాఠశాల వద్ద రూ.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న పాదచారుల వంతెన పనులకు మంత్రి శంకుస్థాపన చేసి మాట్లాడారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ పాఠశాల వద్ద పాదచారుల వంతెన నిర్మించడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయన్నారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్, మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, అబ్బగోని రమేష్‌గౌడ్, మార్కెట్ చైర్మన్ చేకూరి రమేష్, వంగూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.

చదువుకున్న పాఠశాలకే ముఖ్య అతిథిగా..

నల్లగొండ: నలభై ఏళ్ల క్రితం తాను చదువుకున్న పాఠశాలకే ముఖ్య అతిథిగా రావడం సంతోషంగా ఉందని బిల్డర్స్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు డి.వి.ఎస్.రెడ్డి అన్నారు. నల్లగొండలోని ఒక ప్రైవేటు పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో ఆయన పాల్గొని జెండా ఎగురవేసి మాట్లాడారు.



మాట్లాడుతున్న డీవీఎస్ రెడ్డి

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య


మహేశ్ (ఫైల్)

శాలిగౌరారం: మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు బండారు మహేశ్(40) రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు.. మహేశ్ భార్య మిర్యాలగూడ మండలం అవంతీపురం కేజీబీవీలో కాంట్రాక్ట్ వ్యాయామ ఉపాధ్యాయురాలిగా ఇటీవల విధుల్లో చేరింది. దీంతో మిర్యాలగూడలో ఉంటున్న భార్య వద్దకు వెళ్లొస్తానని గురువారం ఇంటి వద్ద తల్లికి చెప్పి వెళ్లిన మహేశ్.. తిప్పర్తి మండల కేంద్రం సమీపంలో గురువారం రాత్రి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మహేశ్ మృతదేహానికి శుక్రవారం నల్లగొండలోని ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం చేశారు. అనంతరం సాయంత్రం మహేశ్ మృతదేహాన్ని గ్రామానికి తీసుకువచ్చారు. మహేశ్ మృతదేహాన్ని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించారు. మహేశ్ కబడ్డీ క్రీడాకారుడు. కొంతకాలం విద్యావలంటీర్‌గా శాలిగౌరారం, ఆకారం జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయుడుగా పనిచేశారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మహేశ్ కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడని, అప్పుల బాధతోనే ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని సన్నిహితులు భావిస్తున్నారు.

ప్రతి పాఠశాలను ఆదర్శంగా తయారుచేస్తా

- ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు: నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలను ఆదర్శంగా తయారుచేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆర్కిటెక్‌తో కలిసి పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, నాయకులు మిర్యాల వెంకన్న, పాల్వాయి చెన్నారెడ్డి, జితేందర్ రెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి: ప్రభుత్వ పాఠశాలల భవనాలను కార్పొరేట్ స్థాయి భవనాలుగా తీర్చిదిద్దుతానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాన్ని, ఆవరణను ఆయన పరిశీలించి మాట్లాడారు.

చండూరు : హిస్టారికల్ భవనంలా చండూరు జిల్లా పరిషత్ భవన నిర్మాణం ఉంటుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆర్కిటెక్ట్ మురళీతో కలిసి పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దోటి వెంకటేశ్ యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం తదితరులు పాల్గొన్నారు.

గట్టుప్పల్ : మండలకేంద్రంలోని వెయ్యి మంది విద్యార్థులకు సరిపడా హిస్టారికల్ పాఠశాల భవనాన్ని నిర్మిస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గట్టుప్పల్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను ఆర్కిటెక్ట్ మురళితో కలిసి పరిశీలించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నామని జగన్నాథం, దండి యాదగిరిరెడ్డి, సంపత్, రావుల రమేష్, వీరమల్ల శ్రీశైలం, మల్లేషం, యాదయ్య పాల్గొన్నారు.


మునుగోడు జెడ్పీహెచ్‌ఎస్ ఆవరణను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మర్రిగూడ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్పొరేట్ స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రముఖ ఆర్కిటెక్ట్ మురళితో కలిసి ఆయన శుక్రవారం పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్‌యాదవ్, మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు, మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య పాల్గొన్నారు.